క్లుప్తంగా

వాణిజ్య ఒప్పందాలను రద్దు చేసుకోవాలి



ఆర్మూర్: భారత ప్రభుత్వం ఇజ్రాయిల్‌తో చేసుకున్న ఆయుధ వాణిజ్య ఒప్పందం రద్దు చేసుకోవాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇజ్రాయిల్ ప్రభుత్వం పాలస్తీనాపై దౌర్జన్యంగా మారణ హోమాన్ని సాగించే తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడుల్ని వెంటనే నిలిపివేయాలన్నారు. ఈమేరకు ఇటీవల ఐదు రాష్ట్రాల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. నాయకులు దేవారం, సారా సురేష్, ఆకుల గంగారం, ప్రధాన కార్యదర్శి రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ సంఘం బలోపేతానికి కృషి చేయాలి



పెర్కిట్(ఆర్మూర్): ఆదివాసి నాయపోడ్ ఉద్యోగ సంఘాన్ని బలోపేతం చేయడానికి ఉద్యోగులు కృషి చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు గాండ్ల రాంచందర్ అన్నారు. పెర్కిట్‌లోని భీమన్నగుడి వద్ద గురువారం సంఘ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలో నూతనంగా ఉద్యోగాలకు ఎంపికైన ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని, ఎస్టీ వర్గీకరణ అంశంపై రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో చర్చించాలన్నారు. కార్తీక మాసంలో నిర్వహించే భీమన్న కల్యాణ ఉత్సవాలకు ఆదివాసీలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలన్నారు. విదేశాలకు వెళ్లే ఆదివాసి విద్యార్థులకు అంబేడ్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం అందేవిధంగా కృషి చేయాలని సూచించారు. నాయకులు లోలం గంగాధర్, శానం పవన్ కుమార్, మూడ అశోక్, పుట్ట రాజేశ్వర్, కొసెడుగు రవి, కొద్రు నవీన్, ఐలాపూర్ రాజు, సంజీవ్, సాయి కుమార్, పుట్ట గంగాధర్, ప్రవీణ్ కుమార్, సుదర్శన్, నరేందర్ పాల్గొన్నారు.

విద్యార్థి ఉద్యమాల దిక్సూచి పీడీఎస్‌యూ



రుద్రూర్: విద్యార్థుల హక్కుల సాధన కోసం, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు చేసి విద్యార్థి పోరాటాల దిక్సూచిగా పీడీఎస్‌యూ నిలిచిందని జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ట్రస్టీ నిర్వాహకులు గొర్రెపాటి మాధవరావ్ అన్నారు. పీడీఎస్‌యూ నిర్మాత జేపీఎస్ ప్రసాద్ సొంత గ్రామమైన కోటగిరి మండలంలోని ఎత్తోండలో గురువారం పీడీఎస్‌యూ అర్ధశతాబ్ది వారోత్సవ ప్రారంభ సభ నిర్వహించారు. ప్రసాద్ సోదరి కాజా కామేశ్వరి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే ప్రసాద్ చిత్రపటానికి నాయకులు పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాధవరావ్ మాట్లాడుతూ.. పీడీఎస్‌యూ అర్ధ శతాబ్ది వారోత్సవాల సభ జరుపుకోవడం మంచి పరిణామం అన్నారు. ఎప్పటికీ విద్యార్థుల పక్షాన పోరాడుతుందన్నారు. నాయకులు గౌతమ్ కుమార్, భాస్కర్, జన్నారపు రాజేశ్వర్, ఆకుల పాపయ్య, శ్రీధర్, దాసు, అరుణ రేఖ, సరిత, రమేష్, కార్తీక్ పాల్గొన్నారు.

బోధన్ పట్టణాభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారం



బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని మహాలక్ష్మి ఆలయంలో గురువారం నూతనంగా ఎన్నికైన పట్టణాభివృద్ధి కమిటీ కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికల అధికారులు పోశెట్టి, లోల శంకర్, ఎంబెల్లి శంకర్ అబ్బయ్య, అజయ్‌కుమార్‌లు ఆయా ప్రతినిధులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం అధ్యక్షుడు గంగాధర్‌రావ్ పట్వారీ, ప్రధాన కార్యదర్శి బీర్కూర్ శంకర్, కోశాధికారి గమరపేట శ్రీను, ఉపాధ్యక్షులు సాయిలు, లింగం, సహాయ కార్యదర్శులు ఈరపురం చిన్న పోశెట్టి, సంగ్రాంలు ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడు మట్లాడుతూ.. కమిటీని అభివృద్ధి పథంలో తీసుకెళతానని అన్నారు. తూము శరత్‌రెడ్డి, పాషా మోయినొద్దీన్, దూప్‌సింగ్, శ్రీకాంత్ గౌడ్, పిట్ల సత్యం, మీర్‌నజీర్ అలీ, ఉద్మీర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మ..

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో బతుకమ్మ సంబురాలు వైభవంగా కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా గురువారం పలు మండలాల్లో సద్దుల బతుకమ్మ నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు, యువతులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చారు. అనంతరం సాయంత్రం వేళ ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఏర్పాటు చేసి బతుకమ్మ పాటలు పాడుతూ.. ఆడారు. "ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మ", "ఒక్కేసి పువ్వేసి చందమామా", "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో" అంటూ పాడే పాటలతో ప్రాంగణమంతా మార్మోగింది. పలువురు కోలాటాలు, నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా గడిపారు. అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకువెళ్లి స్థానిక చెరువులు, కుంటల్లో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. అనంతరం వెంట తెచ్చుకున్న సద్దులను తీసుకుని కుటుంబసభ్యులతో కలిసి ఆరగించారు.



బోధన్‌లోని శక్కర్‌నగర్ రామాలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు







ఆర్మూర్‌లో బతుకమ్మ ఆడుతున్న ఆర్టీసీ మహిళా సిబ్బంది.. కమ్మర్‌పల్లిలోని పసుపు పరిశోధన స్థానంలో.. బోధన్ పట్టణంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



వేల్పూర్‌లో..



పోతంగల్ గ్రామంలో..



బోధన్‌లో బతుకమ్మలతో చిన్నారులు



ఒడ్డేపల్లి గ్రామంలో బతుకమ్మలతో మహిళలు



వెల్మల్ గ్రామంలో..

దుర్గామాతా నమోస్తుతే!

ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారు దుర్గామాత అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈసందర్భంగా అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు, హోమాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. అలాగే పలు మండపాల వద్ద అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. నందిపేటలో దుర్గామాత మండపం వద్ద బాడ్సి కోలాట బృందం ఆధ్వర్యంలో ఆడిన జడకొప్పు కోలాటం అలరించింది.

– సాక్షి నెట్‌వర్క్



కాల్‌పూర్‌లో యాగం నిర్వహిస్తున్న భక్తులు



నాకేశ్వర్ గ్రామంలో..



రుద్రూర్‌లో..




కోమన్‌పల్లిలో..



ఆర్మూర్ పట్టణంలో..



మోస్రాలో కుంకుమార్చన నిర్వహిస్తున్న మహిళలు



బోధన్ పట్టణంలో..



పడగల్‌లో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



తాడ్‌బిలోలి గ్రామంలో..



నాకేశ్వర్‌లో చండీమాత అవతారంలో దుర్గామాత





నందిపేటలో కొప్పు కోలాటం ఆడుతున్న కళాకారులు.. పెర్కిట్‌లో అన్నదానం



జానకంపేటలో..

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

మోర్తాడ్: ఏర్గట్లలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి గురువారం డీఎస్సీ అభ్యర్థులతో కలిసి కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. డీసీసీ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సోమ దేవారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సంక్షిప్తం

నూతన ఏసీపీకి సన్మానం

ఆర్మూర్ టౌన్: పట్టణంలోని ఏసీపీ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ నాయకులు నూతన ఏసీపీ వెంకటేశ్వరరెడ్డికి మర్యాదపూర్వకంగా కలిసి, సన్మానించారు. అలాగే దసరా శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎంపీపీ పస్క నర్సయ్య, నాయకులు ఆలూరు శ్రీనివాస్ రెడ్డి,బేగం శ్రీనివాస్, మారుతి రెడ్డి,రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేకల పరిశీలన

నవీపేట: మండలకేంద్రంలోని ఆశానగర్ కాలనీ సమీపంలోగల గుట్ట ప్రాంతంలో మేకలను వెటర్నరీ వైద్యులు గురువారం పరిశీలించారు. ప్రత్యేక గుడారాలను ఏర్పాటు చేసుకుని మేకలలో సహజసిద్ధంగా లభ్యమయ్యే గింజల మాదిరి రాళ్ల కోసం మేకలను పెంచుతున్నారని సమాచారం వచ్చినట్లు వెటర్నరీ వైద్యులు రతన్, నరేందర్‌రెడ్డి, కార్యదర్శి రవీందర్ నాయక్ తెలిపారు. ఈమేరకు వారు గుట్టకు వెళ్లి పరిశీలించారు. అలాంటి ఆనవాళ్లు కనిపించలేదని, కానీ ఈ దసరాకు గుడారంలో ఉన్న పది మేకలను విక్రయించవద్దని ఆదేశించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



బాల్కొండ: ముప్కాల్ వీడీసీ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సిద్ద రమేశ్, ఉపాధ్యక్షుడిగా కుమ్మరి పెద్ద రాజేశ్వర్, కార్యదర్శి నేర నర్సయ్య, కోశాధికారిగా ముస్కు చిన్న నర్సయ్య, సంయుక్త కార్యదర్శిగా అంగు రాజేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీడీసీ మాజీ అధ్యక్షుడు లింగం, గడ్డం పెద్ద గంగారెడ్డి, కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

భూమిపూజ

రెంజల్(బోధన్): మండలంలోని వీరన్న గుట్టలో గోకుడుబండ(గరుకు స్తంభం) నిర్మాణ పనులకు గురువారం భూమి పూజ నిర్వహించారు. ఆలయ ప్రతినిధి కాపుకార్ మధు, దీక్షాపరులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ

ఎడపల్లి: మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు, మండల జేఏసీ మాజీ కన్వీనర్, మండల స్థానిక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పెరిక రాజలింగం జన్మదినం సందర్భంగా గురువారం ఆయన రాసిన 'మన ఊరు– మన సంఘం, నా ప్రమేయం' పుస్తకాన్ని సభికులు ఆవిష్కరించారు. తహసీల్దార్ ధన్వాల్, లయన్స్ క్లబ్ జిల్లా అధికార ప్రతినిధి కరటూరి సూర్యనారాయణ, నాయకులు ఇల్తేపు శంకర్, రజిత ఎల్లయ్య యాదవ్, సర్పంచులు ఆకుల మాధవి శ్రీనివాస్, శంకర్ నాయుడు, జావిద్ బాబా, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు..

ఆడపడుచులను ఇబ్బంది పెట్టారు...

మోర్తాడ్: ఏర్గట్ల మండల కేంద్రంలో ఇటీవల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరైన మహిళలను గంటన్నరపాటు నిరీక్షించేలా చేసి రెవెన్యూ అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సోమ దేవారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి ఆలస్యంగా రావడంతో అప్పటి వరకు చెక్కులు పంపిణీ చేయకుండా అధికారులు మహిళలను ఇబ్బందికి గురి చేశారన్నారు.

వాహనాల తనిఖీ

రుద్రూర్: రుద్రూర్ శివారులో గురువారం సా యంత్రం ఎస్సై సాయన్న ఆధ్వర్యంలో పోలీ సులు వాహనాల తనిఖీ చేపట్టారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారికి జరిమానాలు విధించారు.

ధాన్యాన్ని దళారులకు విక్రయించొద్దు

- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్

వర్ని: రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోవద్దని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర అందించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వర్ని మార్కెట్ కమిటీలో గురువారం ఆయన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఎంపీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా తదితరులు పాల్గొన్నారు.



వర్నిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ సురేష్ షెట్కర్, పోచారం

రామాలయంలో ఎంపీ పూజలు..

మోస్రా మండల కేంద్రంలోని సీతారామ ఆలయంలో ఎంపీ సురేష్ షెట్కర్ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయనకు ఆశీర్వాదం అందజేశారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కమ్మర్‌పల్లి: ప్రభుత్వ మద్దతు ధరతో ఏర్పాటు చేసిన సోయాబీన్ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి కోరారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ గిడ్డంగి ప్రాంగణంలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో వేల్పూర్‌తో పాటు, కమ్మర్‌పల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఏఎంసీ చైర్మన్ నర్సయ్య, వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంకెట రవి, నాయకులు తిప్పిరెడ్డి శ్రీను, మహ్మద్ అబ్దుల్ రఫీ, పడిగెల ప్రవీణ్ పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లిలో సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార గంగారెడ్డి

తులం బంగారం ఎప్పుడిస్తారో ప్రజలకు చెప్పాలి

- బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి
- లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత

బాల్కొండ: కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంలో రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని హామీచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి, ఎప్పుడిస్తారో ప్రజలకు చెప్పాలని బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ముప్కాల్, మెండోరా మండల కేంద్రాల్లో గురువారం ఆయన పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని స్వయంగా రేవంత్‌రెడ్డి ఎన్నికల వేళ హామీనిచ్చారన్నారు. కానీ ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు కావస్తున్న ఇప్పటికీ ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే హామీని నెరవేర్చాలన్నారు. తహసీల్దార్లు కృష్ణ, సంతోష్‌రెడ్డి, వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యంరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ముప్కాల్‌లో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

రతన్‌టాటాకు ఘన నివాళి

బోధన్‌రూరల్/నందిపేట్(ఆర్మూర్): పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా మృతి చెందడంతో గురువారం ఆర్మూర్, బోధన్ నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో సంతాప సభలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, నాయకులు టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. రతన్‌టాటా దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన మరణం దేశానికి తీరని లోటని సంతాపం వ్యక్తం చేశారు.





నందిపేటలో రతన్‌టాటాకు నివాళులు అర్పిస్తున్న యువకులు.. కల్దుర్కిలో..

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

- స్క్రీన్-1 – మార్టిన్(తెలుగు)–9.00 3.30 10.10, జిగ్రా(తెలుగు)–12.10, వేట్టయన్(తెలుగు)–6.40
- స్క్రీన్-2 – దేవర పార్ట్-1 (తెలుగు) – 11.15 2.50 6.25 10.00
- స్క్రీన్-3 – వేట్టయన్ (తెలుగు) – 9.40, 4.00, 10.20, మా నాన్న సూపర్ హీరో (తెలుగు) – 1.10, 7.30
- స్క్రీన్-4 – విశ్వం (తెలుగు)– 9.30 12.45 4.00 7.15 10.30

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 విశ్వం(తెలుగు)–10.30 4.25 10.20; దేవర పార్ట్-1 (తెలుగు)– 7.10
- స్క్రీన్-2 మా నాన్న సూపర్ హీరో –10.30,4.35; వేట్టయన్(తెలుగు)–1.30 7.30
- స్క్రీన్-3 వేట్టయన్ – 10.30,4.20,10.30; మా నాన్న సూపర్‌హీరో – 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 జిగ్రా(తెలుగు)–12.15; దేవర పార్ట్-1(తెలుగు)– 3.35; మా నాన్న సూపర్ హీరో(తెలుగు)–7.10; మార్టిన్(తెలుగు)–10.10
- స్క్రీన్-2 విశ్వం(తెలుగు)–12.35 3.50 7.05 10.20
- స్క్రీన్-3 వేట్టయన్(తెలుగు)–11.50,8.30,10.00; మార్టిన్(తెలుగు)–3.20
- స్క్రీన్ -4 మార్టిన్(తెలుగు)–10.00; మా నాన్న సూపర్ హీరో(తెలుగు)–1.10; జిగ్రా(తెలుగు) –7.20

లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	మార్టిన్ (తెలుగు)
నటరాజ్	విశ్వం (తెలుగు)
విజయ్	దేవర పార్ట్-1(తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	77,900	వెండి (కిలో)	93,800
22 క్యారెట్స్	71,872		

– నిజామాబాద్ బిజినెస్